334)సామంతం/ధర్మవతి

ప॥ మంగాంబుధి హనుమంత నీ శరణు। మంగవించితిమి హనుమంతా॥

చ॥ బాలార్క బింబము ఫలమనిపట్టిన। ఆలరిచేతలహనుమంతా।
తూలనిబ్రహ్మాదులచే వరములు। వోలిజేకొనిన వో హనుమంతా॥

చ॥ జలధిదాట నీ సత్వము కపులకు। నలరి దెలిపితివి హనుమంతా।
యిలయు నాకసము నేకముగా నటు। బలిమి బెరిగితివి భళీ హనుమంతా॥

చ॥ పాతాళములోపలి మైరావణు-। నాతల జంపిన హనుమంతా।
చేతులు మోడ్చుక శ్రీవేంకటపతి-। నీతల గొలిచే హిత హనుమంతా॥